# ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!



# ఎద్దేర్కనా.. ఎవుసం ఎర్కనా..

## కాంగ్రెసోళ్ల కు వ్యవసాయం గురించి అసలు తెల్వా..

- వారి హయాంలో కరెంట్ కోసం అష్టకష్టాలు పడ్డం..
- ఇప్పుడు 3 గంటల కరెంటు.., 10 హెచ్‌పీ మోటర్ అంటే ఎట్లా..
- ఆ నాయకులను నమ్మేది లేదు.. ఓట్లు వేసేది లేదు..
- స్పష్టం చేసిన రైతులు

“

**మూడు గంటల కరెంటుతో** మూడు మళ్లు గూడ పారయ్. కాంగ్రెస్ అధికారంల ఉన్నప్పుడు కరెంటు ఎప్పుడు వస్తుండెనో? ఎప్పుడు పోతుండెనో? తెల్వకపోయేది. లో వోల్టేజీతో మోటర కాలిపోయేది. ఇగ ట్రాన్స్‌ఫార్మర్ కాలితే ఎన్ని కష్టాలో. ఒక్కొక్కసారి పంటలు ఎండిపోయేవి. ఎవుసం బావులకు 10 హెచ్‌పీ మోటర్లు వాడితే బాయిల నీరు తొందరగ ఖాళీ అయితది. మోటర్ మీద వజను పడి కాలిపోతది. దానికి ఎంత ఖర్చు అయితదో దేవుడికి ఎరుక. రేవంత్‌రెడ్డి, ఆ పార్టీ నాయకులకు ఎద్దర్కెనా.. ఎవుసం ఎర్కనా.. ఎవుసం అంటే అస్సలు తెల్వదు. కాంగ్రెసోళ్ల హయాంల పడ్డ కష్టాలు వీళ్లు మాట్లాడుతుటే మళ్లా గుర్తుకస్తున్నయ్. ఇగ రానియ్యం కాంగ్రెస్‌ను. గెలువనియ్యం కాంగ్రెస్‌ను.

### కమీషన్ల కోసమేనా..



లక్ష్మణచాంద, నవంబర్ 28 : ధరణి ఉంటే రైతుల వివరాలు అన్ని ఆన్‌లైన్‌లో ఉన్నాయి. రైతులెవరూ పట్టాలు చేయించుమని కాంగ్రెస్ లీడర్ల దగ్గరికి వెళ్లరు. అందుకని ధరణిని రద్దు చేయాలంటున్నారు. గ్రామంలో ఉండే కాంగ్రెస్ నాయకులకు లబ్ధి చేకూర్చడానికే వీఆర్‌వో, పట్వారీ వ్యవస్థ తెస్తామంటున్నారు. నాయకుల చేతిలో పట్వారీ వ్యవస్థ పెట్టాలని చూస్తున్నారు. ఇంతకుముందు రైతులు లీడర్ల దగ్గరికి తిరిగి, లంచాలు ఇచ్చి పనులు చేయించుకున్నారు. కేసీఆర్ సారు ముఖ్యమంత్రి అయినంక లీడర్లతో పనిలేకుండా పోయింది. తిరిగి పాత పద్ధతి తెస్తామంటే ఊరుకునేది లేదు. కాంగ్రెస్‌ను అధికారంలోకి రానిచ్చేది లేదు.

**- గడికొప్పుల ముత్తన్న, పీచర, లక్ష్మణచాంద మండలం.**

### కరెంటు గురించి మాట్లాడే అర్హత కాంగ్రెస్‌కు లేదు..



లక్ష్మణచాంద, నవంబర్ 28 : కాంగ్రెస్ గవర్నమెంటులో కరెంటు లేక పగలు, రాత్రి పంట తోటలల్ల గడిపినం. కరెంటు లేక పంటలు ఎండగొట్టుకున్నం. అసలు వారికి రైతుల బాధలు తెలుస్తేకదా కరెంటు ఎంత అవసరమో తెలిసేది. కల్లబొల్లి మాటలు చెప్పి రైతులను మభ్యపెట్టాలని చూస్తే, రైతులు మీరు పెట్టిన బాధలను మరిచిపోరు. మీ కరెంటు వద్దు, మీ కాంగ్రెస్ గవర్నమెంటు వద్దు. రైతుల కోసం పనిచేసే కేసీఆర్ గవర్నమెంటే కావాలి. రైతులంతా కారుకు ఓటేయడం ఖాయం. కాంగ్రెస్ ఓడించడం పక్కా.

**- ఆలుగొట్టు లక్ష్మణ్, లక్ష్మణచాంద గ్రామం.**

### కాంగ్రెస్‌కు మద్దతిస్తే కష్టాలే..



మామడ, నవంబర్ 28 : ఉచిత కరెంటుతో పంటలు పండిస్తున్నం. కాంగ్రెస్ నాయకులు మూడు గంటల కరెంటు ఇస్తే ఎకరం పొలం కూడా పారదు. 10 హెచ్‌పీ మోటరు వేస్తే బోరు నుంచి నీళ్లు సరిగా రావు. నీటి ఊటలు తగ్గి.. మోటర్లు కాలిపోతాయ్. కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేస్తే కష్టాలు కొని తెచ్చుకున్నట్లే. రైతులను రాజు చేస్తున్నది సీఎం కేసీఆర్ సార్. మేమంతా బీఆర్‌ఎస్ పార్టీకే ఓట్లేస్తాం.కేసీఆర్ సార్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేస్తాం.

**- నంద్యానామక్, నల్దుర్తి, మామడ మండలం.**

### కాంగ్రెస్‌ను తరిమికొట్టాలి



మామడ, నవంబర్ 28 : ఎవుసం జేసెటోళ్లకే రైతుల తిప్పలు తెలుస్తాయి. సీఎం కేసీఆర్ సారు వచ్చినంక ఎవుసం బాగుపడ్డది. 24 గంటల కరెంటు ఇస్తుంటే పంటలు పుష్కలంగా పండుతున్నాయి. పూటకో మాట చెప్తూ కాంగ్రెసోళ్లు ఆగం జేస్తుంద్రు. మూడు గంటల కరెంటుతో ఎకరం కూడా పారదు. పెద్ద మోటర్లు పెట్టుకుంటే ఓవర్‌లోడ్‌తో కాలిపోతాయ్. రిపేర్‌ల కోసం మళ్లీ మెకానిక్‌ల చుట్టూ తిరిగాల్సి. రైతుల బతుకుల్లో మట్టికొడుదామనుకుంటున్న కాంగ్రెసోళ్లను తరిమికొట్టాలి.

**- పెద్దబోయి ఆశన్న, రైతు, మామడ మండలం.**

### గందరగోళానికి గురిచేయడానికే భూమాత



లక్ష్మణచాంద, నవంబర్ 28 : రైతులకు కల్లబొల్లి మాటలు చెప్పి గందరగోళానికి గురిచేసి ఓట్లు దండుకోవడానికే రేవంత్‌రెడ్డి భూమాత తెస్తామంటున్నారు. ధరణితోనే రైతులకు ఉపయోగం ఉంది. కొత్తగా మీరు తెచ్చే భూమాతతో రైతులకు ఒరిగేదేమిలేదు. పట్వారీ, వీఆర్‌వో వ్యవస్థ తేవడానికేనా భూమాత. దానితో రైతుకు ఉపయోగమేంది. లంచగొండి తనాన్ని పెంచడానికేనా వీఆర్‌వో వ్యవస్థ. ఇప్పుడు సక్రమంగా భూమి రికార్డులు ఉన్నాయి. కొత్తగా మారేదేమి లేదు. మాకు ఏ మాత వద్దు. ధరణి ఉంటే చాలు.

**- తలారి మోహన్, ధర్మారం,లక్ష్మణచాంద మండలం**

### వీఆర్‌వోలతో ఇప్పుడేం పని?



లక్ష్మణచాంద, నవంబర్ 28 : ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులను లంచాల నుంచి కాపాడడానికి వీఆర్‌వోలను తీసేశారు. వీఆర్‌వోలు పోయినప్పటి నుంచి రైతులు ప్రశాంతంగా ఉన్నారు. వారు లేకుంటా పనులు జరగడం లేదా.. వారు లేకుంటే కాంగ్రెస్ నాయకులకు కమిషన్లు రావేమో. అందుకే వీఆర్‌వోలను మళ్లీ తెస్తామంటున్నారు. వీఆర్‌వోలు పైసలు తీసుకుని కూడా పనులు చేయరు. ఒకరి పట్టాలు ఇంకొకరికి మార్చింద్రు. రికార్డులు రాయకుండానే పట్టా పాస్‌బుక్‌లు ఇచ్చింద్రు. ఆ బుక్‌లు తీసుకొనిపోతే రికార్డులకు లేవు అని చెప్పి రైతులను ఆఫీసుల చుట్టూ తిప్పింద్రు. మళ్లీ ఆ రోజులు రావాలని వీఆర్‌వోలను తెస్తమంటున్నారు. రైతులెవరూ వీఆర్‌వోలు కావాలని కోరుకోవడం లేదు. ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న నిర్ణయమే రైతులకు ఉపయోగం. అందుకే కేసీఆర్ సారు మళ్లీ రావాలే.

**- మంద సుబ్బు, కంజర్, లక్ష్మణచాంద మండలం.**

### ధరణి రద్దుకాకుండా కాపాడుకుంటాం..



లక్ష్మణచాంద, నవంబర్ 28 : రైతులకు ఉపయోగకరమైన ధరణిని రైతులమంతా కలిసి కాపాడుకుందాం. ధరణిపోతే పాత రోజులు వస్తాయి. పాత వారికి పట్టాలు ఇస్తామంటున్నారు. అసలు పట్టాదారులు ఏం కావాలి. పట్టా పుస్తకంలో కౌలుదారులు ఎందుకు. గొడువలు పెంచడానికేనా. రైతుల రికార్డులు సరిగా ఉన్న ధరణిని రైతులంతా కాపాడుకోవాలి. లేదంటే పట్వారీలు పట్టాలను వారి ఇష్టం వచ్చినట్ల మార్చివేస్తారు. అసలు ఇప్పుడు పట్వారీలు, వీఆర్‌వోలతో ఏం పని. రైతులంతా తికమక పెట్టడానికే ధరణిని రద్దుచేస్తామంటున్నారు.

**- అబ్దుల్ వాజిత్, కంజర్, లక్ష్మణచాంద మండలం.**

### ధరణి పోతే పైసలెట్ల వస్తయ్..

లక్ష్మణచాంద, నవంబర్ 28 : పంటలు అమ్మిన పైసలు రావాలంటే రైతులు పాస్‌బుక్ జిరాక్స్ ఇస్తున్నారు. మూడు రోజుల్లో బ్యాంకు ఖాతాల్లో పైసలు ఖాతాల్లో పడుతున్నయ్. ధరణితోనే రైతుల పైసలు బ్యాంకులో పడుతున్నాయ్. కాంగ్రెస్ నాయకులు ధరణిని రద్దు చేస్తమంటున్నరు. ధరణి లేకుంటే రైతులకు పైసలెట్ల వస్తాయి. రైతులకు సహాయకారిగా ఉన్న రైతుబంధు, రైతుబీమా కూడా రావు. రాకుంటే మళ్లీ పాత కథ మొదలైనట్టే. రైతులను అన్ని రకాలుగా ఆదుకుంటున్న ధరణి ఉండాల్సిందే. ముఖ్యమంత్రిగా తిరిగి కేసీఆర్ సారు రావల్సిందే.

**- గొల్ల భీమేశ్, ధర్మారం, లక్ష్మణచాంద మండలం.**

